Regd No. M. 3813

మా గ్రంథాలు తెప్పించుకొనుడు
ధరలు తగ్గింపబడినవి
గోలకొండపత్రిక

పత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౭ ● హైదరాబాదు దక్కన్ ● చిత్రభాను అధిక జ్యేష్ఠ బ॥౧౦ (౩-౬-౧౯౪౨) సోమవారము ● సంచిక ౧

జర్మనీపై ౧౦౩౬ బ్రిటిషు విమానాల దెబ్బలు

అమెరికావారి అలాస్కాపై జపాను విమానాల దెబ్బలు

జూను ౧, ౨, ౩ వ తేదులలో వివిధస్థానములనుండి పంపబడిన యుద్ధవార్తలిక్కడ వివరించబడుచున్నవి.

బర్మా

షాంఘాయి

చైనా

మంచూరియా

ఆస్ట్రేలియా

అలాస్కాపై జపానువిమానాల దాడి

సిలోను ప్రాంతము

పసిఫిక్ ప్రాంతంలో అమెరికావారి విమానాలపని

రష్యా

లిబియా

నల్లగొండ సర్కారీ సభ

జిల్లా భాషకు స్థానం లేదు

(స్వ-వి)

నల్లగొండజిల్లా సర్కారీసభ జరిగెను. అనంతరమున కొన్ని విశేషములు జరిగెను.

(౧) ... లో ...

(౨) ...

(౩) ...

(౪) ...

(౫) ... ప్రజలకు తెలియదు!

బిదరులో ఘోరాలు, హత్యలు

బిదరుజిల్లాలో ... చాలా దెబ్బలు తిలినవియు ... విపరము లింతవరకు తెలియరాలేదు.

మీర్జా యిస్మాయిల్ గారికి దివాను పదవి

... మీర్జాయిస్మాయిల్ గారు ... "హిందూ" పత్రిక ... తెలిపినది.

బ్రిటను-జర్మనీ

రెడ్డి హాస్టల్

విద్యార్థి వేతనములు

రెడ్డిహాస్టలుకు ... ఈ సంవత్సరము ... రెడ్డిహాస్టల్ కార్యదర్శిగారు తెలుపుచున్నారు.

రెంచిగారి ప్రశ్నలకు మహాత్ముని ఉత్తరములు

హిందూ ముసల్మానుల సమస్యను గురించి సంభాషణ

సర్ యువిక్టర్ రెంచిగారు పోయిన [illegible] రోజులలో సేవాగ్రామమందు గాంధిమహాత్మునితో సంభాషించిరి- ఆ సంభాషణను గాంధిమహాత్ముని కార్యదర్శి వ్రాసికొనినాడు- దానిని రెంచిగారు ఇప్పుడు "స్టేట్సుమన్" ఆంగ్లేయపత్రికలో ప్రకటించినారు- అందులోని ముఖ్యవిషయములు ఈ క్రింద తెలుపబడుచున్నవి.

సర్ యువిక్టర్ రెంచిగారు జిన్నాగారితో సంభాషించినపుడు జిన్నాగారు "ముసల్మానులు ఎన్నటికిని హిందువుల అధికారమునకు లోబడరు." అని చెప్పిరట- దీనివిషయములో రెంచిగారు మహాత్ముని అభిప్రాయమడుగగా, మహాత్ముడిట్లు సమాధానమిచ్చినాడు: "ముసల్మానుడు నేనెంత భారతీయుడనో అంతే భారతీయుడును, అదే నేత్రములుగలవాడు- హిందువులకును ముసల్మానులకును మూలభేదము లేదు- ఒకే దేశములో మేము సోదరులవలె అనేక తరములనుండి యుంటిమి- ఇన్నియేండ్లుగా సాధ్యమైనట్టిదిప్పుడు ముందును తప్పక సాధ్యము కాగలదు ... జిన్నాగారు ఆశాభంగము చెందినవారివలె ఏవిధముననైనను తనవాదమును నిల్పుకొనుటకై పోరాడుచున్నారు. ఎట్లయినను, లోబడియుండవలెనను భయము ఉత్తభయమే- [illegible] ప్రజలను ఎవరును లొంగదీసికొనజాలరు- అంత సంఖ్యగలవారిని అల్పసంఖ్యవారనదగునా? పార్సీలను లొంగదీసికొనియుంచుకొనవలెనన్నను కూడ స్వయముగా నేను ప్రతిఘటింతును- పార్సీలు చాల కొద్దిమందియే యున్నారు- అందరును కలిసిగలిసి మెలసియుందురు- అందరును సమానముగనుండవలెను నా యుద్దేశము. ఇంతవరకును కాంగ్రెసు [illegible]-"

రెంచి: స్వాతంత్ర్యము గలిగినట్టి రాజ్యములలో సమానస్థితిగల భారతదేశము బ్రిటిషుకూటములో కెనడా ఆస్ట్రేలియాలవలె నిలిచియుండుటకు వీలుగానా!

మహాత్ముడు- భారతదేశము కెనడా ఇండియాలవలె ఉండజాలదని కొన్ని సందర్భములలో తెలిపితిని- ఇప్పుడు బ్రిటిషుకూటము తెల్లవారి రాజ్యముల కూటము. కాని నేను మీకంటె ఒక అడుగు ముందుకు బోయెదను- బ్రిటిషుకూటము మాత్రమేయేల? ఎవరు గెలిచినను, యుద్ధాంతమున అన్ని రాజ్యముల కూటము ఉండవలెను- బ్రిటిషుకూటముపై యీ యిది ఏర్పడవలెను- ఏరాజ్యము గాని దాని వెలపలనుండరాదు- జర్మనీ, ఇటలీ, రష్యా అన్నియు చేరవలెను- ఇప్పుడు బ్రిటను యొక్క మిత్రదేశాలు మాత్రమే కాదు- అట్టి కూటములో భారతదేశము సంతోషముగా చేరగలదు-

రెంచి: మీరు కనిపోని ఆశ పెట్టుకొనుచున్నారు. యూరపుఖండములో "సర్వజనసంఘము" నొకదానిని స్థాపించుటకై నేను ఏడేండ్లు కృషిచేసియున్నాను. పోయిన యిరువది యేండ్లలో అక్కడ నా అనుభవమునుబట్టి మీరు కోరిన అంతర్జాతీయ కూటము ఏర్పడగలదని నేను ఆశపెట్టుకొనజాలకున్నాను- ఏదియెట్లున్నను విశ్వసోదరత్వము మీకును నాకును సమానముగ ఆదర్శమైయున్నది. మరి అట్లైనచో ప్రపంచము అగోచరదశ్యమునకు సిద్ధముగ లేనపుడు కనీసము కొన్ని రాజ్యముల కూటముగనైనను ఉన్నదానిని నాశము చేయుటగాని లేక పరిత్యజించుటగాని వివేకమేనా?

మహాత్ముడు: పరిత్యజించుమని అనుటలేదు- బ్రిటిషుకూటమును విస్తరింపజేయుమనుచున్నాను- బ్రిటను సంపూర్ణముగా గెలిచినచో నాజీజర్మనీ ఫాసిస్టుఇటలీ, బహుశా బోల్షివిక రష్యాకూడ అదృశ్యము కాగలవు. బ్రిటను నిష్కపటముగానున్నచో (నాకది అనుమానమే) అప్పుడది అన్ని రాజ్యములతోను సమానమైన పద్ధతితో చేర్చుకొనగలదు.

రెంచి- అట్లాంటికు చార్టరులో చెప్పిన దేమయు ప్రకారము?

మహా- అట్లాంటికు చార్టరు ఎంత? అది పుట్టినప్పుడే సముద్రములో మునిగిపోయినది. నాకది అర్థము కాదు- భారతదేశము ప్రజాస్వామ్యస్థాపనకు తగినదని ఆ పెద్దలు ఒప్పుకొనుటలేదు- చర్చిల్ గారు ఆచార్టరు భారతదేశమునకు వర్తించదనియే చెప్పినారు- [illegible] ప్రకటనలు [illegible] మాటలని మాప్రజలు [illegible] నేను విశ్వసించజాలను [illegible] నిష్కపటులైనచో [illegible] సన్నిహితతే.

రెంచి: యుద్ధము ముగియువరకు [illegible] మీ అభిప్రాయములను [illegible]- అయినను మీరు బ్రిటిషువారి యుద్ధప్రయత్నమును ఆటంకపరచుటలేదు ఎందుకు?

మహాత్ముడు: బ్రిటనుదిక్కుతోచకుండ [illegible] నేను చెప్పియుంటిని- కాని [illegible] ఇదియిష్టమని నేను నిరూపించియున్నాను- అహింసాత్మకముగ విప్లవము కల్పించవలెనని కోరెదను- ఇట్టి [illegible] వారలను వదలి పెట్టినపుడు 'ఒక గురుతుమాత్రము' అను మాటలను (symbotio) ఉపయోగించుటవల్ల ప్రభుత్వము వారికి చిక్కు కలిగించలేదని ఒప్పుకొనినవారలైరి- కాంగ్రెసువారు కొనినచో, బ్రిటిషువారి శక్తిని యుద్ధమునుండి మరలించగల విప్లవము కలిగించుట సాధ్యమైనదే

రెంచి; బ్రిటను జయించవలెనని మీరు కోరరు కాదా? ఏట్టిపరిస్థితులలోనైనను వారియొద్ద యుద్ధప్రయత్నమునకు ముమ్మరముగా సహాయము చేయజాలరా?

మహాత్ముడు: బ్రిటిషుసేనకు ఉపద్రవము కలుగవలెనని నేను కోరుటలేదు. ఇట్లు చెప్పినపుడు, నేను మొదట చెప్పినమాటలను మార్చితిననవచ్చును- కాని నా జీవితకాలమంతయు నేనాచరించుచుండిన దానిని త్రోసివేసి ఇంతవరకు యుద్ధప్రయత్నమునకు ముమ్మరముగా సహాయము చేయజాలను.

రెంచి; గత [illegible] కిందటి స్థితితో పోల్చినచో బ్రిటిషు అభిప్రాయము భారతదేశమునకనుకూలముగా మారినదని చెప్పలేరా? గ్రేట్ బ్రిటనులో నేడు ప్రజాభిప్రాయమునందు రెండుబలీయ పక్షములున్నవి- ఒకటి [illegible] సంయుక్తరాష్ట్రములకును, అధినివేశములకును, (డొమినియనులకు) బ్రిటను అంతకంతకెక్కువ సన్నిహితముగుచుండవలెనని కోరుచున్నవి- ఎందుకనగా ఇంగ్లీషుభాష మాట్లాడు ప్రజాస్వామికము నొక కూటముగా చేయవలెనని దానికి ధ్యేయము భారతదేశము [illegible] నాగరికత విజాతీయమనియు [illegible] ఆంగ్లోసాక్సనులకు కలిసివచ్చునది కాదనియు [illegible] అందువల్ల భారతదేశమునుండి చీలవలెనని యు ఆపక్షమనుచున్నది- మరొక పక్షములోనివారలు బ్రిటిషుకూటము యొక్క ఖ్యాతిప్రధానముగ దానిలో ఏజాతికిగాని, ఏమతమునకుగాని, ఏరంగునకుగాని చెందిన రాజ్యములైనను తమలో చేర్చుకొనగలవనుమాటనుబట్టియే యున్నవి- మీ అభిప్రాయములును జిన్నాగారి అభిప్రాయములును పరస్పర భిన్నములుగా నుండుటవల్ల కలిగిన చిక్కు అను దృష్టిలోనుంచుకొని చూచినచో మేము నిష్కపటులమని మీరు తలచరా? మేము వదలిపెట్టిపోవుచో దేశములో అరాజకము [illegible] జరుగదా?

మహాత్ముడు: భారతదేశమునకు సమానస్థానము మీరుయిచ్చెడి పక్షమొకటి బ్రిటనులో ఉన్నదని నేను నమ్ముచున్నాను- కాని అది లెక్కకురానంత అల్పసంఖ్యాకము- వారి అభిప్రాయమును గౌరవింతును అది సాక్షమైనదే- కాని దానిని చూచుకొని నేను మురిసిపోను- ఎందుకనగా పరిపాలనవిధానమును నిర్ణయించు అధికారము గలిగియున్నవారల వైఖరి మరొకతీరుగ నున్నది- కాబట్టి నాకు లెక్కకువచ్చునది సెక్రటరీ అఫ్ స్టేట్ గారొక్కరే- వారిమాటలలో నిష్కపటత్వము [illegible] కనిపించుటలేదు- వారు నిష్కపటులైనచో మొదట మీరందరును కలిసి ఒకపరిష్కారము చేసికొనవలెనని కోరరు- జిన్నాగారు [illegible] నేనువారికి [illegible], వా[illegible] మూడవవారి [illegible] ఉంచుకొనవది స్పష్టమైనవిషయమే లండనులో "చంద్రబల్లమహాసభ" కాలములో వారట్లే చేసియుండిరి- అక్కడ [illegible] "అల్పసంఖ్యాకపక్షములతో ఒడంబడిక" అనునది మాకు వినిపించబడెను- బ్రిటిషు చరిత్రలోని అధ్యాయములన్నిటిలోను ఎక్కువ అవమానకరమైనవాటిలో అది యొకటియైనది- కడపటిమాట తనదేనని సెక్రటరీ అఫ్ స్టేట్ గారు గ్రహించవలెను- ఇందుకే మీరు లేచిపోండి, సముద్రములోనే మేము ఒక ఒడంబడికను కుదుర్చుకొనగలము- అని చెప్పియుంటిని- అరాజకము పుట్టియింకను జరుగవచ్చును- అది చాలసంభవమే కాని [illegible] శాంతి కలుగగలదు.

రెంచి: యుద్ధము అన్నియు పూర్తియైన [illegible]-

మహాత్ముడు: [illegible] భారతీయసేనలనునది జీతముకొరకై మాత్రమే పనిచేయుచున్నవి. అవిదేశములోని ప్రజలు ఒకరి [illegible] ఉపయోగించుకొనునపుడు [illegible] హిందూముసల్మానులు పోరాడుకొందురు- వారిలో క్రమముతో సోదరులతోను కొట్టుకొందురు- కాని త్వరలో అలసిపోగలరు- అప్పుడు గౌరవము కలిగించు సంధిని కుదుర్చుకొను వివేకము మాలోనుండగలదు.

రెంచి- ఇదంతయు కనిపోనిదానిని ఊహించుట గాదా?

మహాత్ముడు- నేను దేనిని గాని ఊహించుటలేదు- ఇవినిత్యము జరుగుచుండునవియే. [illegible] ఒకరినొకరు కొట్టుకొందురు- [illegible].

రెంచి- [illegible] ముసల్మానులతో కలిసి భోజనముకూడ చేయరు- ఈ సాంఘికాచారముల కట్టుబాటులు ఎంతో చేయుచున్నవని జిన్నాగారనుచున్నారు-

మహాత్ముడు- లేదు. మీరు జర్మనులతో కలిసి భోజనములు చేయుదురు- యుద్ధము చేయుదురు- అయినను మీకు ఒకరొకరిపైగల ద్వేషము పట్టరానిదిగనున్నదే!

రెంచి- ముసల్మానులు, బ్రిటను పాకిస్థానము నొప్పుకొనినను, మీరు దానిని ప్రతిఘటింతురని నేను గ్రహించవచ్చునా?

మహాత్ముడు- బ్రిటిషువారికిని ముసల్మానులకును గల ఒడంబడికతో నాకు నిమిత్తము లేదు- హిందువులకును ముసల్మానులకును కుదిరిన ఒడంబడికయే నాకు ముఖ్యము-

రెంచి- బ్రిటను స్వాతంత్ర్యముకొరకును, ప్రజాస్వామికవ్యవస్థకొరకును ఉన్నదని మీరు తలచరా? కనడా, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాలను చూడుము!

మహాత్ముడు- దుర్బలజాతులవారలను దోచుకొనుటకై మీరు వాటిని ఆదర్శములుగ పెట్టుకొనియున్నారు. నేను దక్షిణాఫ్రికాలో ఇరువదియేండ్లుంటిని- మీకు [illegible] వారికిని జరిగిన దోపు లాభముల పంపకము విషయమున [illegible] నేనెరుగుదును- ఇదే పని ఆఫ్రికాలో మరొకచోట జరుగుచున్నది-

రెంచి- ప్రపంచకూటమునకు చాలకొద్దిమంది మాత్రమే సంసిద్ధులు. ఏకూటములోగాని మీరిపుడు చేరుట కిష్టపడుదురు?

మహాత్ముడు- ఆఫ్రికా, చైనా, జపాను, అన్నియు చేరినపుడు కాని నేనెక్కడగాని దాస్యస్థితిలో చేరజాలను.

రెంచి- అన్యరాజ్యాక్రమణయత్నములను నిరోధించుటకొరకు సాయుధసేన నుంచుటకు మీరు ఒప్పుకొననిచో మరల హిట్లరులు పుట్టగలరు-

మహాత్ముడు- న్యాయమున్నచో హిట్లరులు పుట్టరు. మానవులు ఇతరులు చేయుచున్న అన్యాయములకొరకు [illegible] ఉపద్రవము తెచ్చిపెట్టరు.

రెంచి; అబిసీనియా సంగతి చూడుడు, సాయుధమైన అంతర్జాతీయసేన యొకటియుండినచో ముస్సోలిని ఆదేశమును జయించకుండ మేము చేసియుండగలిగెడివారము-

మహాత్ముడు; మీరు అల్పదోషమును పెద్దదోషము చేసి తొలగించజాలరు- ఇటలీ లేకుండ మీరు చేయగలిగియుండవచ్చును- కాని అదెట్లు తటస్థించును? యూరపియనేతరజాతులను దోచుకొనుటలో బ్రిటను యొక్క విజయములవల్ల మొదట బిస్మార్కు, తరువాత ముస్సోలిని తరువాత ఇతరులు పాఠములు నేర్చినవి-

రెంచి; బుద్ధి ఇప్పుడు తొలగిపోవుచుండుట లేదా! ఇంగ్లాండులో అది తొలగిపోవుచున్నదని నేను నమ్మకముగా మీకు చెప్పగలను- ఇరాకు సంగతి చూడండి దానికి మేము స్వాతంత్ర్యమిచ్చినాముకదా!

మహాత్ముడు: నేడు ఇరాకులో స్వాతంత్ర్యమున్నదని నేను ఒప్పుకొనను- ఇపుడు జరుగుచున్న సంగతుల చరిత్రను మీకు నేను చెప్పగలను- ఏదియు శాశ్వతము గాదు- యుద్ధమైనతర్వాత సదుద్దేశ్యము సంగతి మాత్రమే ఎవరుగాని చెప్పగలరు; అధమపక్షము ఇరాకునకైనను యుద్ధానంతరము నిజమైన సంపూర్ణస్వాతంత్ర్యము ఉండగా చూపవలెనని నాకాంక్ష.

రెంచి: భారతదేశము బ్రిటిషువారి రాజ్యకూటములో దాని యిష్టమైననే చేరునట్లు చేయవలెనను మాటకు అనుకూలురైనవారలు బ్రిటనులో మీరనుకొనుచున్నంతమందికంటె ఎక్కువమంది యున్నారు. విశ్వసించుటకు యత్నించండి- నేను దానికి మీకు నిదర్శనము చూపగలను- లేబర్ పార్టీ లేదా?

మహాత్ముడు: మీపార్టీ వృద్ధి చెందుచున్నదని నేను విశ్వసించుచున్నాను. అయినను మీరు ఇంకను లెక్కలోనివారు కారని నాతలంపు, అయితే మీరు లేబర్‌పార్టీ మాట నెత్తినారు నేడు దానిచేతకానితనము భయానకమైనంతయున్నది అది లార్డులసభలో స్థానము నేర్పరచుకొనినది.

ఆంధ్ర దేశగ్రంథాలయ సంఘము

నూతనపాలకవర్గపు ఎన్నికలు

౧౯౪౬ మే నెల ౨౮ ౨౯ తారీఖులలో పెద కాకానిలో జరిగిన ౨౦వ ఆంధ్రదేశగ్రంథాలయ మహాసభాసందర్భమున మైసంఘాధ్యక్షులు శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావు, ఎం-ఏ- గారి అధ్యక్షతను ఆంధ్రదేశగ్రంథాలయ సంఘపాలక వర్గము సర్వసభ్యసభ సమావేశమై సాధ్యమయినంతవరకు గ్రంథాలయశిక్షణతరగతులు నడుపుటకు కార్యదర్శికి అధికారమిచ్చుచును శ్రీయుతులు మారేపల్లి రామచంద్రశాస్త్రి భూపతిరాజు తిరుపతిరాజు పాతూరి కృష్ణారావుగార్లను ఆంధ్రదేశగ్రంథాలయ సంఘమున కు శాశ్వతగౌరవసభ్యులుగా ఎన్నుకొనుచు "ఆంధ్రగ్రంథాలయం" పత్రికను "గ్రంథాలయ సర్వస్వము"గ మార్చవలెనని తీర్మానములు చేయబడెను.

౧౯౪౬-౪౭కు సంవత్సరమునకు క్రిందివారు పాలకవర్గముగ ఎన్నుకొనబడిరి.

శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమ రావుగారు అధ్యక్షులు. శ్రీ సురవరము ప్రతాపరెడ్డి అయ్యంకి వెంకటరమణయ్య శరణురామస్వామి చౌదరి గార్లు ఉపాధ్యక్షులు. శ్రీ పాతూరి నాగభూషణం గారు కార్యదర్శి. శ్రీ అడుసుమల్లి శ్రీనివాసరావు, మల్లెల శ్రీరామమూర్తి, వేగేశ్న నారపరాజు గార్లు సహాయకార్యదర్శులు. శ్రీ కోమర్తి శాంతామయ్యగారు కోశాధిపతి. శ్రీ భట్టుకుమారస్వామి కాగితేని వెంకయ్య సూరపరాజు కోటయ్య కొటూరి సత్యనారాయణ, పుట్టంబాకదుర్గాప్రసాదరావు, మారేపల్లి రామచంద్రశాస్త్రి వేమూరి నాగేశ్వరరావు, డి-కృష్ణయ్య దేశాయి కప్పురావు, ఆర్-నరసింహారెడ్డి కడప కామకృష్ణ గ్రంథాలయప్రతినిధి కె-హల్-యర్ర సోమరాజులు గార్లు సభ్యులు.

ఎన్నికల జరిగిన రెండుగంటలలోపున తమసభ్యత్వచందా చెల్లించనందున తమయంగీకారమును తెలుపనందున పాలక వర్గసభ్యుల ఎన్నిక రద్దుచేసి నూతనసభ్యులను ఎన్నుకొనుటకై పాలకవర్గమువారి కధికారమిచ్చుచు మరొక తీర్మానము చేయబడెను-

తేనీటిమోటారు చేయుచున్నపని

ఇండియా టీ మార్కెటు ఎక్స్పాన్షన్ బోర్డు వారు రక్షామిలిటరీ తేనీటి మోటార్లను భారతీయ నికుల ఉపయోగార్థము నియోగించినారని తెలియుచున్నది. తేనీటి మోటార్ల ఉద్యమము దాదాపు మూడు మాసములక్రిందట నే ప్రారంభింపను త్వరలో అభివృద్ధి గాంచినదని తెలుపుట కిప్పుడు ఇవ్వబడిన మోటారుల సంఖ్యయే నిదర్శనం. కేవలం సైనికుల ఉపయోగార్థమింకా తేనీటి మోటారుల అవసరమనిపించుచున్నది.

ఈ తేనీటి మోటారులతో ఎప్పటికప్పుడు తాజాగా మంచిరుచిగల తేనీటిని తయారుచేసి యిచ్చుటకు తగిన ఏర్పాట్లుండుటయేగాక రేడియో, గ్రామఫోను మొదలగు ఏర్పాట్లున్నవి.

తేనీరు త్రాగుటవల్ల సైనికుల శరీరమునకును, రేడియో గ్రామఫోనులవల్ల వారిమనస్సులకు ఉత్సాహము కలుగును. పైన ఏర్పాటుచేయబడిన మోటారులలో ప్రస్తుతము గ్రామాలలో ఇండియా లోను విదేశములయందును సేవసలుపుచున్నవి-వీటిలో యుండే యింకొక ముఖ్యవిషయమేమనగా ప్రతి తేనీటి మోటారుయందును దేశభాషలలో వార్తాపత్రికలు, వారపత్రికలు పుస్తకములు సామానున్న దొరకగలవు. ఈ పద్ధతి భారతసైనికులకు చాలా ఉపయోగకరముగా యున్నదనుటకు గత .... తేనీరు పంచియివ్వబడినది-

కావలెను

తెలుగు, ఇంగ్లీషు భాషలలో కంపోజు చేయుటకు, మంచి అనుభవముగలిగిన కంపోజిటర్లు కావలెను. వారి వారి అనుభవములనుబట్టి వేతనములు నిర్ణయింపబడును. కోరికగలవారు తొందరగా స్వయముగావచ్చి యీక్రిందిచిరునామా గలవారితో వివరములను తెలుసుకొనవచ్చును.

మేనేజరు
గోలకొండపత్రిక,
త్రూపుబజారు
హైదరాబాదు [దక్కన్]

హర్ లనణచుటకై సింధులో సైనికశాసనం

హర్ తెగవారి దురంతాలకులోనైన సింధులో జారుగణకే సైనికశాసనం ప్రకటించబడినదని ఒక ప్రభుత్వప్రకటన తెలుపుచున్నది-

ప్రభుత్వప్రకటనలో యీవిధముగా ఉన్నది:

"అనేకనెలలనుండిపైగా సింధులో హర్ తెగవారు దౌర్జన్యకృత్యాలు విధ్వంసకచర్యలు, దోపిడీలు జరుపుచు జిల్లాలన్నింటిని బెదరగొట్టుచున్నారు-హర్ తెగవారు పీర్ పగారోపట్ల మూఢవిశ్వాసంతో చర్యలు జరుపుచున్నందున సివిల్ అధికారులశక్తితో వీరినిఅణచుట సాధ్యము కాకపోయినది-ప్రజలలో అపరిమితమైన భయోత్పాతముని లింపారు- హర్ తెగవారు.

"హర్ తెగవారి దుండగాలువ్యాపించినప్రదేశానికి ఇటీవలనే ఆంగ్లేయసోల్జర్లుటకు ఒక సైనిక పటాలమును పంపబడినది- ఈ ప్రదేశం కొంతభాగం ముఖ్యంగా సింధునదికి తూర్పున కేతి, హైదరాబాదు, మీర్ పూర్ ఖాస్ జిల్లాలు-

"సాధ్యమైనంతశీఘ్రముగా శాంతిభద్రతలు ఏర్పరచుటకు ప్రయత్నించవలసినదని ఒక మిలిటరీ కమాండరు పంపబడినాడు-ఫలితముగా సైనికశాసనము ప్రకటింపబడింది- దీనిమూలముగా ప్రత్యేక కోర్టులుస్థాపించబడి పట్టుబడిన హర్ తెగవారిని వెంటనే విచారించుట జరుగును-

విమ్చీ వారి విమానాలతో బ్రిటిషువారి సంఘర్షణ

అల్జీరియా ప్రాంతంలోకి బ్రిటిషువిమానాలు వచ్చుటవిషయమై విమ్చీ ప్రభుత్వమువారు అనిమానాలు ఫ్రెంచివారి సముద్రభాగంలోకివచ్చు టేలయని ఆక్షేపన చేసియుండిరిగదా! ఆవిషయంలో బ్రిటిషుప్రభుత్వ నౌకాశాఖవారును విమానశాఖవారునుకలిసి మేజిస్టేతిన గావించినఒకప్రకటనలో అవిమానాలసంఘర్షణ అల్జీరియా సముద్రతీరానికి పదియునది మైళ్లదూరములో జరిగినదిగానఅది ఫ్రెంచివారిప్రదేశములో జరిగినట్లు కాదనియు, ఫ్రెంచివారిప్రదేశంలోకి బ్రిటిషువిమానాలువచ్చుటవల్ల జరిగినసంఘటనకూడ కాదనియు సమాధానమిచ్చినారు.

గ్రంథాలయ పట్టప్రదానోత్సవము

ఆంధ్ర దేశ గ్రంథాలయ సంఘమువారిచే ౧౯౪౬ ఏప్రిలులో నడుపబడిన గ్రంథాలయ శిక్షణ తరగతులలో చదివి గ్రంథాలయ ప్రవేశ పరీక్షయందుత్తీర్ణులైన గ్రంథ భాండాగారులకు యోగ్యతాపత్రములనిచ్చు నిమిత్తము ౨౮-౫-౪౬ వ తేదిసాయంత్రము ౪గంటలకు ౨౦వ ఆంధ్రదేశ గ్రంథాలయమహాసభా మంటపమున, పెదకాకానిలో ఆంధ్ర దేశ గ్రంథాలయ సంఘాధ్యక్షులు శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావు ఎమ్.ఏ గారి అధ్యక్షతను సభయొకటి జరిగెను-శిక్షణతరగతులకు సంబంధించిన నివేదికను సంఘకార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణంగారు చదివిరి-అధ్యక్షులు శ్రీ హరిసర్వోత్తమరావుగారు అచ్చటికివచ్చినవారికి వారి యోగ్యతాపత్రము లొసగిరి-మొదటితరగతిలో అందరిలో మొదటివాడుగా కృతార్థుడైన శ్రీ మేడసాని తిరుపతిరాయునికి సంఘపక్షమున గ్రంథమొకటి బహూకరింపబడెను.

అనంతరము గుంటూరుజిల్లాబోర్డుఅధ్యక్షులును, మద్రాసుఅసెంబ్లీసభ్యులునగు శ్రీ కల్లూరి చంద్రమౌళి, బి.ఎ.బి.ఎల్.గారు భాండాగారులకు హితవుతోకూడిన తమఉపన్యాసమును చెప్పిరి-త్యాగబుద్ధి, సేవాదీక్షకలిగి మీరు తమధర్మమును నెరవేర్చవలసినఅవసరమును వారుతమఉపన్యాసమునవివరించిరి-భారతదేశ విజ్ఞానాభివృద్ధికై ఒకవిధానమును నూదించి, ఇందు గ్రంథభాండాగారులు తమనిధి నెట్లునెరవేర్చవలెనో స్పష్టపరచిరి.

సభాధ్యక్షులు క్రిందిఅర్థమునిచ్చుఉపన్యాసము, విద్యార్థుల నాశీర్వదించినపిమ్మట ఉపన్యాసకులకు, సభాధ్యక్షులకు కార్యదర్శి వందనములు తెలిపెను.

"మీరు .... విదకుండు గాక! మీరు .... ఉపకర్తలు అగుదురు గాక!"

ఇంతటితో సభ .... మహోత్సవము ముగిసెను-

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా లిమిటెడ్

1946 సంవత్సరపు 3 o/o డిఫెన్సు బాండ్లు కొనుటకై సెంట్రల్ బ్యాంకువారి ప్రత్యేకస్కీము.

(1) సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారు 1946 సంవత్సరపు 3o/o డిఫెన్సు బాండ్లు ప్రకటింపబడినరేటుప్రకారము యిత్తురు.

(2) బాండ్లకొరకు దరఖాస్తుచేయువారు తాముబాండ్లుకోరిన మొత్తములో ప్రతి 100 కు ..... ను ముందుగా చెల్లింపవలయును. రు. 100 లకు అంతకుపైనగాని దరఖాస్తులు తీసికొనబడును.

(3) తరువాత బాండ్లమొత్తము యీక్రిందివిధముగా చెల్లింపవలయును. మొదటి మూడు నెలలవరకు ప్రతినెల 5 గాని అంతకన్న ఎక్కువగాని చెల్లింపవలయును, మిగతమొత్తము దరఖాస్తుచేసిన తేదినుండి రెండుసంవత్సరములలోగా కొన్ని వాయిదాలలో పూర్తిగా చెల్లింపవలయును.

(4) బాండు విలువపూర్తిచేయుటకై చెల్లింపడిన కిస్తుమొత్తముపై బ్యాంకువారు సాలుకు 2 1/2 వంతున వడ్డీయిచ్చెదరు.

(5) పూర్తిమొత్తముచెల్లించిన తరువాత బాండ్లుయివ్వబడును.

(6) బాంకుమొత్తముపూర్తిగా చెల్లించినతరువాత పరిపూర్ణ 2 1/2 వడ్డీ ...... బాండు యివ్వబడినతేనుండి సరియైనవడ్డీ చెల్లింపబడును

(7) బాండుయొక్క పూర్తిమొత్తమును చెల్లించకముందే అవసరమైనయెడల బ్యాంకువారు దానిని మార్కెటురేటుప్రకారము ఏమియు కమీషన్ లేకుండ కొనియిచ్చి దానికైయింకా చెల్లించవలసినసొమ్మును పట్టుకొని మిగతసొమ్ము నిత్తురు.

హైదరాబాదు-దక్కన్
28—8—46

మేనేజరు.
కె. జె.. వికాజీ

చందా వివరాలు
సం॥రము చందా 2 హాలీ రూపాయిలు
ఆరునెలలకు ,, 1-8-0 ,,
బ్రిటిషిండియాలో సం॥చందా ౩ ॥ రూపాయలు
విడిపత్రిక 0-1-3
పాతపత్రిక నెల ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

The only paper that reaches the masses in the Dominions

Best Medium For Advertisement

Volu 17 — No 10 | Published on every Monday and Thursday — Hyderabad Dn. | 8—6—1942

ఆం. మ. స్థాయిసంఘ సభ్యుల రాజీనామాలు

అనంతరకర్తవ్యాలోచనకై సమావేశము

—ఖద్దరుసమావేశములో ప్రవేశపెట్టబడి, ఆమోదింపబడిన సంస్కరణలతీర్మానము అంగీకరించజాలని స్థాయిసంఘసభ్యులందరు తమ సభ్యత్వపదవులకు రాజీనామాలు యిచ్చియుండిరి. మహాసభలో పాల్గొనిన వారందరికి తెలిసినవిషయమే. ఏకారణముచేతనైనా పురంలో సంస్కరణనిరాకరి. ... ఆ కారణములచేతనైని ఎట్టిమార్పులు లేక యథాస్థితిలో నున్నందున మళ్ళీ పురంతీర్మానమే సరియగు విధానమనియు, ఆ విధానమును అనుసరించుట అవసరమనియు తలంచువారు ఇదివరకే స్థాయిసంఘసభ్యత్వములకు రాజీనామాలనిచ్చి యున్నారు. ... మున్ముందు కర్తవ్యమును గూర్చి యోచించి నిర్ణయించుట అవసరమని తోచుచున్నందున ... శుక్రవారం మధ్యాహ్నం ... హైదరాబాదులో ... సమావేశము ... అభిప్రాయములతో ఏకీభవించువారందరు దీనినే ఆహ్వానముగా భావించి సమావేశములో తప్పక పాల్గొనగోరుచున్నాము.

ఇట్లు,

(హైదరాబాదు) మందుముల రామచంద్రరావు
చిక్కుల్లపల్లి రామచంద్రరావు
సమావేశకర్తలు.

తిండిలేక ఆత్మహత్య శిశుహత్య

ఇబ్రహింపట్నము తాలూకా ... ఒక పల్లెలో ఒక పురుషుడు తనభార్య ముగ్గురు పిల్లలకు తిండిలేక మలమలమాడుచుండిరి. ... భార్యకు ... కష్టపెట్టెదరట. ... పోయినది. ... ఇద్దరు పసిపిల్లలు ... చచ్చినారు. పెద్దపిల్లవాడుపడినచోట ... "నాపిల్లలకు తిండిలేక మలమలమాడి పోయినారు ... ఇప్పుడు నాను ... ప్రత్యేకపరిస్థితులను ... శిక్షను ... నిర్ధారణ చేసినారు.

జీతాలకోతలు

హైదరాబాదుసంస్థానములో ఉన్నతాధికారులజీతములలో కోతలుకోసి ... ప్రాప్తి అయినది. ... ఇంకా సంపూర్ణముగా ... చిన్నచిన్న ఉద్యోగులజీతాలు ఇంకాను ... కోతలో చేసియున్నట్లులేదు.

బాలికల ఉన్నతి పాఠశాల
(నారాయణగూడెము)

గుర్తుగా గల ఈవిధముగా ప్రకాశము చేయబడినది.

ప్రొఫెసరు శిరసూరి హనుమంతరావు [ఎం.ఏ. ఎల్-టి.] గారు ఆంధ్రవాఙ్మయము [విజ్ఞానము] ... సంపుటములు (గ్రంథాలయముకొరకు అనుగ్రహించినారు. పాఠశాలార్థి ... ఇంకనుకొన్ని ఉత్తమగ్రంథముల ననుగ్రహింపవాగ్దానమొసగినారు.

శ్రీమతి కల్యాణమువరస్వతమ్మగారు (శ్రీ కందుకూరి వీరేశలింగముపంతులుగారి (10) సంపుటములలో వారివద్దనున్న ... సంపుటములను గ్రంథాలయముకొరకు ... ఈపుస్తకములిప్పుడు దొరకుటలేదు. ... గారి యనుగ్రహమునకు ...

గ్రంథదానమొనర్చిన పైవారికి మా కృతజ్ఞతా వందనములు.

మా. హనుమంతరావు కార్యదర్శి

సీతారాంబాగు సంస్కృతపాఠశాల ఉచిత శిక్షణము... ప్రారంభమగుచున్నది. విద్యార్థులు కోరుచున్నారు.

ఈసంవత్సరము మద్రాసు యూనివర్శిటీ ఓరియంటల్ టైటిల్ వ్యాకరణశిరోమణి ప్రిలిమినరీ పరీక్షలో సీతారాంబాగుపాఠశాలనుండి పంపబడినవారిలో గోవిందము, అప్పలాచార్యులు సం (13), ... నరసింహాచార్యులు (13) అమరవాది, ... ఆచార్యులు సం (13) ... ఉత్తీర్ణులైయున్నారు.

గో. శ్రీ॥ నరసింహాచార్యులు

హైదరాబాదులోని నారాయణగూడా, హైదరగూడా రాంకోటి, లింగంపల్లి మున్నగు ... పాఠశాల ... వారా ... సమీపంలో ఏర్పాటుచేసినారు.

Printed and Published by ... Golkonda Power Press Hyderabad Dn. Editor S. Prathapa Reddy B. A. B. L.